# కింగ్డమ్ ఆఫ్ బహ్రైన్ విదేశాంగ శాఖ మంత్రి భారత్ పర్యటన

ఫిబ్రవరి 19, 2015

భారత విదేశాంగ శాఖ మరియు ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ ఆహ్వానం మేరకు, కింగ్డమ్ ఆఫ్ బహ్రైన్ విదేశాంగ శాఖ మంత్రి, హిస్ ఎక్సెలెంసి షేఖ్ ఖాలిద్ బిన్ అహ్మెద్ బిన్ మహమ్మద్ అల్ ఖలీఫా, 22 ఫిబ్రవరి 2015 న భారత్ కు విచ్చేయనున్నారు. శ్రీమతి సుష్మా స్వరాజ్ తో కలిసి ఆయన ఇండియా-బహ్రైన్ జాయింట్ కమిషన్ యొక్క మొదటి సమావేశమునకు సహధ్యక్షత వహిస్తారు.

ఇరు ప్రజల మధ్య దగ్గరి సంబంధాలతో మరియు ఎప్పటి కప్పుడు రెండు దేశాల మధ్య జరుగుతున్న ఉన్నత స్థాయి రాజనైతిక పర్యటనలతో, భారత్ మరియు బహ్రైన్ లు స్నేహపూర్వక మరియు గౌరవపూర్వక సంబంధాలు కలిగి వున్నాయి. కింగ్డమ్ ఆఫ్ బహ్రైన్ చక్రవర్తి హిస్ మేజేస్టి కింగ్ హమద్ బిన్ ఈసా అల్ ఖలీఫా భారత్ కు తన మొదటి అధికార పర్యటన ఫిబ్రవరి 2014 లో చేశారు.

2013-14 లో US $ 1.3 బిలియన్లకు పైగా ద్వైపాక్షిక వాణిజ్యము జరిపిన బహ్రైన్ గల్ఫ్ ప్రాంతములో భారత్ కు ముఖ్యమైన భాగస్వామి. 4,00,000 లకు పైగా ప్రవాసీ భారతీయులు బహ్రైన్ లో పనిచేస్తూ ఆ దేశ అభివృద్ధికి పాటుపడుతున్నారు. బహ్రైన్ అభివృద్ధి కై వారు చేస్తున్న కృషి అందరూ గుర్తించినటువంటింది మరియు మన గొప్ప ద్వైపాక్షిక సంబంధానికి ఓ ముఖ్యమైన ఆధారం.

రాబోయే ఈ పర్యటనలో, ఇరు పక్షాలు ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగిన ఇతర విషయాలపై చర్చలు జరుపుతాయి.

న్యూ ఢిల్లీ

19 ఫిబ్రవరి, 2015